సీబీఐ పేరుతో వైద్యురాలికి బెదిరింపు

రూ.48 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

సిటీబ్యూరో, ఏప్రిల్ 23(నమస్తే తెలంగాణ): ఫెడెక్స్ కొరియర్‌లో మీ పేరుతో మలేషియా నుంచి ఢిల్లీకి డ్రగ్స్ వచ్చాయంటూ.. వైద్యురాలిని బెదిరించిన సైబర్‌నేరగాళ్లు రూ.48 లక్షలు దోచుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన బాధితురాలికి.. తాను సీబీఐ కానిస్టేబుల్‌నంటూ ఓ మహిళ వీడియో కాల్ చేసింది. దీంతో పాటు బాధితురాలి వాట్సాప్ నంబర్‌కు సీబీఐ నుంచి అరెస్టు వారెంట్ కాపీ అంటూ ఓ పత్రాన్ని పంపించారు. వీడియో కాల్, వారెంట్ కాపీ చూసిన బాధితురాలు ఆందోళనకు గురైంది. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. నీవు కాల్ డిస్‌కనెక్ట్ చేయవద్దు.. కాల్ డిస్‌కనెక్ట్ చేస్తే హైదరాబాద్‌లోని మీ ఇంటికి పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారు.. అంటూ బెదిరించింది. బాధితురాలితో సుమారు రెండు గంటల పాటు మాట్లాడి.. ఆ తర్వాత బ్యాంకు ఖాతా గురించి ప్రస్తావించి, డబ్బులు డిపాజిట్ చేయించుకున్నారు. కేసు విచారణ తర్వాత డబ్బంతా తిరిగి వస్తుందని నమ్మించింది. బాధితురాలి ఖాతాల నుంచి రూ.48 లక్షలు (ఫిక్స్‌డ్ డిపాజిట్లు) నిందితులు తమ ఖాతాల్లోకి మార్చుకున్నారు. ఇదంతా మోసమని గ్రహించిన బాధితురాలు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
Syndicate

హైదరాబాద్ సుల్తాన్ బజార్, ఆర్య సమాజ్ దగ్గర, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500095.
ఫోన్: 040-23438711
ఇ-మెయిల్ ఐడి: cb0844@canarabank.com

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్, హైదరాబాద్ సుల్తాన్ బజార్ శాఖ, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, **శ్రీ శివమూర్తి కలసప్పవర మరియు నవీన్ కలసప్పవర (హామీదారు)** నుండి కెనరా బ్యాంక్, సుల్తాన్ బజార్, హైదరాబాద్‌కు బకాయి **రూ. 39,29,760.62 (ముప్పై తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల అరవై రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)** ప్లస్ దానిపై **01-04-2023** నుండి వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా ప్రాతిపదికన" 29-05-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) & ఇతర పార్టీలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వేలం తేది & సమయం: 29-05-2024న ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం. వరకు బయానాను 27-05-2024న సా॥ 5.00 గంటలలోగా డిపాజిట్ చేయాలి.

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ: హైదరాబాద్, చిక్కడపల్లి, జవహర్ నగర్, ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ వద్దగల మున్సిపల్ నం. 1-1-18/31, నం. 1-1-18/32 (TRT No.115 & 116) కలిగిన ఆస్తిలో 237.91 చ.గజాల విస్తీర్ణం మొత్తంలో 28 చ.గజాల భూమి అవిభాజ్య వాటాతో సహా కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ కలుపుకుని 900 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ''విమలమ్మ హోమ్స్'' గా పిలువబడే బిల్డింగ్ కాంప్లెక్స్‌లో మూడవ అంతస్తుపై GHMC No.1-1-18/31 & 18/32/302 కలిగిన ఫ్లాట్ నం.302 మరియు **సరిహద్దులు: నివాస ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్.

ఆస్తి రిజర్వు ధర: రూ. 21,52,000/- మరియు బయానా: రూ. 2,15,200/-

ఇతర నియమ నిబంధనలు: 1) వేలం/బిడ్డింగ్ వెబ్‌సైట్ **https://indianbankseauction.com** ద్వారా ''ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్'' ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేముందు సవివరమైన నియమాల కొరకు వెబ్‌సైట్ దర్శించవలసిందిగా సూచించడమైనది.
2) ఆస్తిని **27-05-2024న ఉ. 11.00 గం. మరియు మ. 3.00 గం.ల** మధ్య అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో తనిఖీ చేసుకోవచ్చును.
3) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, సుల్తాన్ బజార్ శాఖ, హైదరాబాద్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను లేదా కెనరా బ్యాంక్, సుల్తాన్ బజార్ శాఖ, హైదరాబాద్, A/c. No. 209272434, IFSC కోడ్: CNRB000844 అకౌంట్‌కు జమ అయ్యేల RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి.
4) వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు **రూ. 50,000/-** గుణకాలలో తమ ఆఫర్లు పెంచుకోవచ్చును. ''ఆన్‌లైన్'' వేలం ముగింపు సమయానికి అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు పైన) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతాడు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారించబడుతుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన 'ఇ-వేలం' లింక్‌ను లిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: మేనేజర్, శ్రీ వేణు కొండ, సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైదరాబాద్ సుల్తాన్ బజార్ శాఖ, హైదరాబాద్. ఫోన్: 040-23438711, 7382932279.

తేది: 19-04-2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

గూగుల్‌లో ఉద్యోగమంటూ.. రెండో పెండ్లికి సిద్ధమన్నాడు

షాదీ.కామ్‌లో మహిళను పరిచయం చేసుకొని.. పెండ్లి పేరుతో రూ.1.8 కోట్లు కొట్టేశాడు

గ్లాస్ కట్టర్ నుంచి ఘరానా చీటర్‌గా ఎదిగిన నిందితుడు

అరెస్టు చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): జీవితాంతం నీతోనే ఉంటానంటూ ఓ మహిళను నమ్మించి రూ.1.8 కోట్లు కొట్టేసిన ఘరానా మోసగాన్ని సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు పెండ్లి పేరుతో చాలా మందిని నమ్మించి, డబ్బు కాజేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. పలువురు బాధితులు బయటకు చెప్పుకోలేక ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడినట్టు విచారణలో తేలింది. సైబర్‌క్రైమ్స్ ఏసీపీ రవీందర్‌రెడ్డి ఈ కేసు వివరాలను వెల్లడించారు. చిత్తూరు జిల్లాకు చెందిన కొమినేని వంశీ చౌదరి హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న వెంకటాద్రి రెసిడెన్సీలో ఉంటున్నాడు. డిగ్రీ చదువును మధ్యలోనే ఆపేసి.. 2009లో బెంగళూరుకు వెళ్లాడు. అక్కడ ప్లైవుడ్ షాప్‌లో గ్లాస్ కట్టర్‌గా చేరాడు. ఆ దుకాణం పక్కనే జాబ్ కన్సల్టెన్సీ కార్యాలయం ఉన్నది. అక్కడికి వచ్చిపోయే వారితో మాట్లాడుతూ.. ఎక్కడెక్కడ ఉద్యోగాలు ఉంటాయి.. ఎలాంటి ఉద్యోగాలు ఉంటాయి.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నాడు. అక్కడి నుంచే మోసాలు చేయడం ప్రారంభించాడు. పెండ్లి చేసుకుంటానని మహిళలను నమ్మించి అందిన కాడికి దోచుకోవడం మొదలు పెట్టాడు. మహిళల నుంచి దోచుకున్న సొమ్ముతో విలాస వంతమైన జీవితాన్ని గడుపుతూ, ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే షాదీ.కామ్‌లో తన ప్రొఫైల్‌ను అప్‌లోడ్ చేశాడు. తాను విడాకులు తీసుకున్నానంటూ తన ప్రొఫైల్‌లో పొందుపరిచాడు. రెండో పెండ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నానంటూ పేర్కొన్నాడు. అంతేకాదు.. తాను అమెరికాలోని గూగుల్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు సూచించాడు. గూగుల్ పేరుతో ఓ నకిలీ ఐడీ కార్డు, ఇండియన్ కస్టమ్స్‌కు సంబంధించిన ఫేక్ స్టాంపులతో సర్టిఫికెట్లు కూడా తయారు చేసి, పలువురిని నమ్మించాడు.

ఇదిలా ఉండగా.. బాధితురాలి భర్త 2008లో అనారోగ్యంతో చనిపోయాడు. ఆమె అమెరికా, ఇంగ్లాండ్‌లో ఉద్యోగాలు చేసింది. ఆమె ఇంట్లో రెండో పెండ్లి చేసుకోవాలని ఒత్తిడి తేవడంతో తన ప్రొఫైల్‌ను 2018లో షాదీ.కామ్‌లో అప్‌లోడ్ చేసింది. ఆమెకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. బాధితురాలి ప్రొఫైల్‌ను చూసిన వంశీ చౌదరి, ఆమెను పెండ్లి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానంటూ మెసేజ్ పెట్టాడు. ఆమెను మోసం చేసేందుకు ప్రత్యేకంగా రెండు ఈ మెయిల్ ఐడీలు, అమెరికా, లండన్ నంబర్లను రూ.1,610 చొప్పున మూడు కొనుగోలు చేసి, ఆ నంబర్లతోనే అమెరికాలో ఉన్నట్లు బాధితురాలిని నమ్మించేందుకు మెసేజ్ పంపించాడు. పెండ్లి చేసుకున్న తరువాత కూడా అమెరికాకు వస్తానంటేనే పెండ్లి చేసుకుంటానంటూ వంశీ చౌదరి షరతు కూడా విధించాడు. బాధితురాలి కుటుంబ సభ్యులు పెండ్లికి ఒప్పుకున్నారు. కొద్ది రోజుల తర్వాత తాను అమెరికా నుంచి వస్తున్నాను.. అని చెప్పి.. ఓ రోజు బాధితురాలి ఇంటికి వెళ్లాడు. తన మాయమాటలతో బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను నమ్మించి ఒప్పించాడు. కొద్దిరోజుల తర్వాత ఈ పెండ్లికి తన కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంలేదని, నాకు వారు అవసరంలేదు.. నీతోనే నా పెండ్లి అంటూ నమ్మించాడు. అంతేగాక.. ఇష్టంలేని పెండ్లి చేసుకుంటున్నానంటూ నా కుటుంబ సభ్యులు తన మొత్తం బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని, ఆర్థికంగా సహకరించాలని, అమెరికా వెళ్లిన తర్వాత మొత్తం డబ్బు తిరిగి ఇస్తానంటూ నమ్మించి, బాధితురాలి కుటుంబం నుంచి రూ.1.8 కోట్లు కాజేశాడు. కరోనా సమయంలో బాధితురాలి కూతురు ఆస్పత్రిలో చేరగా.. ఆస్పత్రి ఖర్చుల కోసం కొంత డబ్బు ఇవ్వాలని కోరగా.. చేతులెత్తేశాడు. చిన్నారి మరణించింది. ఆ తర్వాత నిందితుడు కనిపించకుండా పోయాడు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు.. అతడిని వెతకడం మొదలుపెట్టింది. ఎక్కడా అతడి ఆచూకీ తెలియకపోవడంతో సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన ఏసీపీ రవీందర్‌రెడ్డి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేశ్ బృందం నిందితుడిని అరెస్టు చేసింది. అతడి వద్ద నుంచి ఫోన్లు, కస్టమ్స్ అధికారులకు సంబంధించిన నకిలీ రబ్బర్ స్టాంపులు, గూగుల్, కస్టమ్స్‌కు చెందిన నకిలీ ఐడీ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

నాని కార్స్‌లో భారీ అగ్నిప్రమాదం

కాలి బూడిదైన 23 కార్లు

భారీగా ఆస్తి నష్టం

ప్రమాదంలో కాలిపోయిన కార్లు

బంజారాహిల్స్, ఏప్రిల్ 23: సెకండ్ హ్యాండ్ కార్స్ షోరూమ్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో పెద్దఎత్తున కార్లు కాలి బూడిదయ్యాయి. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. యూసుఫ్‌గూడ గణపతి కాంప్లెక్స్ సమీపంలో ఉన్న శ్రీ నాని కార్స్ అనే సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయ కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. కార్లను విక్రయించేందుకు పెట్టిన కస్టమర్ల వాహనాలతో పాటు కొంతమంది డీలర్లు పార్క్ చేసిన కార్లు క్షణాల్లోనే మంటల్లో చిక్కుకున్నాయి. నాని కార్స్ ఆఫీసులో పనిచేసే అంజాద్ మంటలను గమనించి, కొన్ని కార్లను బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాడు. అయితే, గదిలో కీస్ ఉండటంతో వీలుకాలేదు. తన యజయాని నరేందర్ అలియాస్ నానికి సమాచారమివ్వడంతో అతడు అక్కడికి చేరుకుని రెండు మూడు కార్ల అద్దాలు పగలగొట్టి లోనికి వెళ్లి కార్లను నెట్టుకుంటూ బయటకు తీసుకువచ్చారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో జూబ్లీహిల్స్ ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలార్పారు. అయితే, అప్పటికే ఆవరణలో ఉన్న అన్ని కార్లకు మంటలంటుకోవడంతో బుగ్గిపాలయ్యాయి. 19 కార్లు పూర్తిగా కాలిపోగా, 4 కార్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు గుర్తించారు. నాని కార్స్ యజమాని నరేందర్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వేసవికాలం కావడంతో విపరీతమైన వేడికి తోడు బ్యాటరీలో ఏర్పడిన సమస్యతో ప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాతనే అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని తెలిపారు. కాగా, తమ కార్లను విక్రయించగా వచ్చిన డబ్బుకు మరింత డబ్బు కలిపి కొత్త కార్లను కొనుక్కోవాలన్న ఆశతో కార్లను అక్కడ పెడితే.. అవి కాలి బూడిదయ్యాయని పలువురు కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

చెల్లని చెక్కులు.. కేసులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 23: జీహెచ్‌ఎంసీకి చెల్లని చెక్కులు ఇచ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఆస్తిపన్ను వసూళ్లలో జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ లక్ష్యాన్ని అధిగమించింది. నెలరోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టి నిర్ధేశిత రూ.33.73 కోట్ల లక్ష్యానికి గానూ.. రూ.33.75 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేశారు. అయితే, ఆస్తిపన్ను చెల్లింపులలో కొంతమంది జీహెచ్‌ఎంసీకి చెల్లని చెక్కులు ఇచ్చారు. 2022-23 వరకు ఉన్న పాత బకాయిలను సైతం ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ జీహెచ్‌ఎంసీ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌ను అందించిన విషయం తెలిసిందే. దీంతో ఆస్తిపన్ను చెల్లింపులకు మార్చి 31తో ఆఫర్ గడువు ముగియడంతో సదరు నగదు, చెక్కులను ట్రెజరీకి సమర్పించారు. అందులో సుమారు 12కు పైగా చెక్కులు బౌన్స్ అయ్యాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ ఆధ్వర్యంలో అధికారులు సదరు చెక్కులకు సంబంధించిన వ్యక్తులపై స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం..

నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లపై చర్యలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 23(నమస్తే తెలంగాణ): విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తీసుకుంటూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులకు సెలవులు రద్దు చేస్తూ ఇటీవల జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రొనాల్డ్ రాస్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఆయా కారణాలతో నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు సెలవుకు దరఖాస్తు చేసుకున్నారు. వీరి లీవ్‌లు అప్రూవల్ కాకముందే.. విధులకు డుమ్మా కొట్టారు. ఈ మేరకు నలుగురిపై సస్పెండ్ వేటు వేస్తూ రొనాల్డ్ రాస్ ఆదేశాలు జారీ చేశారు. మెహిదీపట్నం, బేగంపేటకు సంబంధించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మౌళిక, గోషామహల్‌కు చెందిన రాకేశ్, మూసాపేటలో నిహారిక, జూబ్లీహిల్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న సౌమ్యపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

సూరారం ఎస్ఐ సస్పెండ్

ఎస్ఐ నారాయణ సింగ్

దుండిగల్, ఏప్రిల్ 23: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సూరారం ఎస్ఐ నారాయణ సింగ్ సస్పెండ్ అయ్యారు. వివరాలిలా ఉన్నాయి.. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గత జనవరిలో మహిళ(45)అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ కేసును ఎస్ఐ నారాయణసింగ్ దర్యాప్తు చేశారు. అయితే, కేసు దర్యాప్తు పూర్తి చేయకుండానే చేతులు దులుపుకొన్నారు. కాగా, ఇటీవల కేసుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ డీసీపీ ఆరా తీసి, రికార్డులను పరిశీలించారు. కేసు విచారణ పూర్తి చేయకుండానే మూసివేసినట్టు డీసీపీ గుర్తించారు. దీనిపై ఎస్ఐ నారాయణసింగ్‌ను ప్రశ్నించగా.. అతడి నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో అతడిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఉప్పల్, ఏప్రిల్ 23 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందారు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం.. మేడిపల్లి సత్యనారాయణపురం నివాసి వర్షిత్‌రెడ్డి(23) ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. విదేశాలకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. బ్యాంకు పనుల నిమిత్తం మంగళవారం ఉదయం మేడిపల్లి నుంచి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో ఉప్పల్ నల్లచెరువు ప్రాంతంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టి, తీవ్రంగా గాయపడిన అతడు మృతి చెందాడు.

గౌలిగూడలో రూ.50 లక్షల నగదు పట్టివేత

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 23: అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రూ.50 లక్షల నగదును పట్టుకున్నారు. అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు కథనం ప్రకారం.. గౌలిగూడకు చెందిన కుమార్ నగల వ్యాపారి. ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గౌలిగూడలో నిర్వహించిన తనిఖీల్లో.. కుమార్ వద్ద రూ.50 లక్షల నగదు లభించింది. ఆ నగదుకు సంబంధించిన సరైన పత్రాలు చూపకపోవడంతో అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

చెరువులను కాపాడేందుకు.. తీసుకున్న చర్యలు వివరించండి : హైకోర్టు

హైదరాబాద్: చెత్త, నిర్మాణ వ్యర్థాలతో చాంద్రాయణగుట్టలో ఉన్న జల్‌పల్లి, ఉమాన్‌సాగర్ చెరువుతో పాటు ఇతర చెరువులను కాపాడేందుకు తీసుకునే చర్యలు వివరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మెట్రో ప్రాజెక్టు రాకతో పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో ఆక్రమణదారుల కన్ను చెరువులపై పడిందంటూ ఒక పత్రికలో వచ్చిన కథనాన్ని హైకోర్టు సుమోటో ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించి మంగళవారం విచారణ చేపట్టింది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాసిన లేఖను పిల్‌గా తీసుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శులు, జీహెచ్‌ఎంసీ కమిషనర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్, మెట్రోరైల్ ఎండీ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది.

పెళ్లికి ముందు వధువు అదృశ్యం

వెంగళరావునగర్, ఏప్రిల్ 23: పెండ్లికి ఐదు రోజుల ముందు వధువు అదృశ్యమైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ కార్మికనగర్‌లో నివాసముండే అన్షు కుమార్ మాదాపూర్‌లో ఫిజియోథెరఫిస్ట్‌గా పనిచేస్తుంటాడు. వరంగల్ శ్యాంపేటకు చెందిన బ్యాచ్‌మెట్ సంధ్య, అన్షుకుమార్ ఏడేళ్ల నుంచి ప్రేమించుకుంటున్నారు. ఈ నెల 26న ఇరుపక్షాల పెద్దల అంగీకారంతో పెండ్లికి ఏర్పాట్లు చేశారు. ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు సంధ్యతో కలిసి వచ్చి.. కార్మికనగర్‌లో ఉంటున్నారు. ఈనెల 22వ తేదీన డ్యూటీకి వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంట్లో సంధ్య కనిపించలేదు. తనకు కాబోయే భార్య సంధ్య అదృశ్యంపై బాధితుడు అన్షుకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

దుండిగల్‌లో మహిళ దారుణహత్య!

కొడుకుపైనే అనుమానం..!

పోలీసుల పనితీరుపై అసహనం..

దుండిగల్, ఏప్రిల్ 23: దుండిగల్ పీఎస్ పరిధిలో దారుణం జరిగింది. సుమారు 45 ఏండ్ల వయసున్న ఓ మహిళను హత్య చేసి, నీటి సంప్‌లో పడేశారు. ఈ దారుణానికి కన్న కొడుకే ఒడిగట్టాడా..! ఇతరులెవరైనా చేశారా..! అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. దుండిగల్ పరిధిలోని డీ పోచంపల్లి 120 గజాల కాలనీలో సక్కుబాయి (44) కుటుంబం ఉంటుంది. ఆమె భర్త చనిపోయాడు. ఆమె ఇద్దరు కుమారులైన అంజి, శేఖర్‌ల పెండ్లి చేసింది. అందరూ ఒకేచోట ఉంటూ.. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 20న రాత్రి క్యాటరింగ్ పనులు ఉండటంతో పెద్ద కుమారుడు అంజి తన ద్విచక్ర వాహనంపై తల్లిని తీసుకొచ్చి, గండిమైసమ్మ చౌరస్తా వద్ద దింపి వెళ్లాడు. పనులకు వెళ్లిన ఆమె మరుసటిరోజు తిరిగి ఇంటికి రాలేదు. ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలిస్తుండగా.. సాయంత్రం గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో ఉన్న బౌరంపేట సతీశ్ సొసైటీలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న నీటి సంపులో శవమై కనిపించింది. మృతురాలి తలపై బండరాయితో మోది, హత్య చేసిన తర్వాతే నీటి సంపులో పడవేసి ఉంటారని పోలీసులు, స్థానికులు అనుమానిస్తున్నారు. అదేవిధంగా.. ఈ దారుణానికి ఆమె పెద్ద కుమారుడే ఒడిగట్టి ఉంటాడన్న అనుమానాలను కూడా స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి రెండో కుమారుడు శేఖర్ ఈ నెల 21న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల పనితీరుపై అసహనం...

మహిళ దారుణ హత్యకు గురైన ఘటన ఈ నెల 21న జరిగింది. ఈ కేసుకు సంబంధించిన విషయాలను పోలీసులు బయటకు పొక్కకుండా చూడటంతో పాటుగా.. కేసు విచారణ పట్ల జాప్యం చేస్తుండటంతో బాధిత కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ముమ్మరంగా తనిఖీలు

రూ.16 కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో/అబిడ్స్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.15.44కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.7కోట్ల 13 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, 20,989 లీటర్ల అక్రమ మద్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు. 211మందిపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 439 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించామన్నారు. 289 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2,957 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు రూ.77.50లక్షల నగదు, రూ.22.65 లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు చెప్పారు. మంగళవారం రాత్రి ఎంజే మార్కెట్ చౌరస్తాలో అబిడ్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీలలో ఓ వ్యాపారి వద్ద రూ.65 లక్షల నగదు పట్టుబడింది.

లైంగిక దాడి కేసులో జీవితఖైదు

నాంపల్లి కోర్టులు/మెహిదీపట్నం, ఏప్రిల్ 23(నమస్తే తెలంగాణ) : లంగర్‌హౌజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన లైంగిక దాడి కేసులో అతీఖ్‌ఖాన్(29)కు జీవితఖైదుగా నాంపల్లి ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి టి.అనిత మంగళవారం తీర్పు వెల్లడించారు. సహజ మరణం పొందేంత వరకు జీవితఖైదుగా శిక్షను అనుభవించా